వరాహమిహిర విరచిత

# బృహత్సంహిత

(శ్రీ భటోత్పల వ్యాఖ్యానం)

2

డా॥ శిష్ట్లా ఉమామహేశ్వరశర్మ

మోహన్ పబ్లికేషన్స్
రాజమహేంద్రవరం - 1

# బృహత్సంహిత

## షట్త్రింశోధ్యాయము

## గంధర్వనగరలక్షణము

శ్లో: ఉదగాదిపురోహిత నృపబలపతియువరాజదోషదం ఖపురమ్
సితరక్తపీతకృష్ణం విప్రాదీనామభావాయ 1

తా॥ ఉత్తరాది దిశయందున గందర్వనగరము కనిపించినచో క్రమముగా పురోహిత రాజ,సేనాధిపతి,యువరాజునకునూ, అశుభఫలములు కలుగును. తెలుపు, ఎఱుపు, పసుపు,నీలము లేక నలుపు రంగులతో గంధర్వనగరము కనిపించినచో క్రమముగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్ర జాతులకు నాశము కలగించును. (గంధర్వనగరమనగా ఆకాశమున అనేకమగు రంగులు పతాకములు రూపములతో మేఘముల వలన ఏర్పడిన ఆకృతులు)

శ్లో: నాగరనృపతిజయావహముదిగ్విదిక్షం వివర్ణనాశాయ
శాంతాశాయాం దృష్టం సతోరణం నృపతివిజయాయ 2

తా॥ ఉత్తర దిశ యందున గంధర్వనగరము కనిపించినచో రాజులకు విజయ మును గలిగించును. విదిశలయందున కనిపించినచో అనగా ఆగ్నేయాది కోణముయందున గంధర్వనగరము కనిపించిన సంకరజాతివారికి కీడును గలగించును. దిశలు శాంతముగా నుండి ఆదిశయందున తోరణములతో కూడిన గంధర్వనగరము కనిపించినచో రాజునకు విజయము శుభమునూ గలుగును.

శ్లో: సర్వదిగుత్థం సతతోత్థితం చ భయదం నరేంద్రరాష్ట్రాణామ్
చౌరాటవీకాన్ హన్యాద్ ధూమానలశక్రచాపభమ్ 3

తా॥ నిరంతరమునూ అన్నిదిశలయందుననూ గంధర్వనగరము ఉదయించి నచో రాజునకునూ ఆదేశమునకునూ భయమును గలిగించును. పొగతోకూడిననూ, లేక అగ్ని, లేదా ఇంద్రధనుస్సువంటి కాంతితోడ కూడియున్న గంధర్వనగరము చోరులకును, వనమున నివశించువారలకునూ (కొండజాతివారికి) నాశము గలగించును.

శ్లో: గంధర్వనగరముత్థితమాపాండురమశనిపాతవాతకరమ్
దీప్తే నరేంద్రమృత్యుర్వామే-రిభయం జయం సవ్యే 4

తా॥ పాండురవర్ణముతో కూడిన గంధర్వనగరము ఆకశమున కనిపించినచో వడగండ్ల వానయూ అధికమగు వాయువువీచుట జరుగును. అధికకాంతితోడ ఏదిశయందున్ననూ ఆదిశకు చెందిన రాజునకు మృత్యువు గలుగును. వామభాగమున కనిపించినచో శత్రుభయము, దక్షిణభాగమున గంధర్వనగరము కనిపించినచో విజయము గలుగును.

# బృహత్సంహిత

## ఏకచత్వారింశోధ్యాయః

## ద్రవ్యనిశ్చయమ్

శ్లో: యే యేషాం ద్రవ్యాణామధిపతయో రాశయః సముద్దిష్టాః
మునిభిః శుభాశుభార్థం తానాగమతః ప్రవోఽక్ష్యామి 1

తా॥ మునులవలన తెలుపబడిన ద్రవ్యములయొక్క రాశులు తదధిపతులను శుభాశుభఫలములను ఆయా శాస్త్రములందున తెలుపబడినవన్నియూ అవలోకించి ఇచట నేను తెలుపుచున్నాడను.

శ్లో: వస్త్రావికకుతుపానాం మసూరగోధూమరాలకయవానామ్
స్థలసంభవౌషదీనాం కనకస్యచ కీర్తితో మేషః 2

తా॥ వస్త్రములు, ఉన్నివస్త్రములు (గొర్రెల వెంట్రుకలతో చేయువస్త్రములు) చిరుశెనగలు గోధుమలు, రాలక (అనగా అమరకోశమునందున "యక్షధూపః సర్జరసో శాల సర్వరసావాపి , బహురూపేపి" అనియుండుట వలన చెట్టునుండి ఉత్పత్తి అగు గుగ్గిలము గా పేర్కొనవచ్చు.) యవలు, భూమియందున ఉత్పత్తి అగు ఓషధులు, బంగారము (సువర్ణము) వీటి అన్నింటికినీ స్వామి మేషరాశి.

శ్లో: గవి వస్త్రకుసుమగోధూమశాలి యవమహిషసురభితనయాః స్యుః
మిథునేఽపిధాన్య శారదవల్లీశాలూకకార్పాసాః 3

తా॥ వస్త్రములు, పుష్పములు, గోధుమలు, శాలిధాన్యము, యవలు, దున్నపోతులు (మహిషములు) వృషభములు (ఎద్దులు లేక గిత్తలు) వీటికి వృషభరాశి స్వామి అగుచున్నది. మిధునరాశి ధాన్యము, శరదృతువునందున ఉత్పన్నమగు లతలు, జాతీ ఫలములు (జాజికాయలు) పత్తి, వీటికి స్వామి అగుచున్నది.

శ్లో: కంకిణి కోద్రవకదళీదూర్వాఫలకందపత్రచోచాని
సింహే తుషధాన్యరసాః సింహాదీనాం త్వచః సగుడాః 4

తా॥ ఆళ్లధాన్యము, అరటి, దూర్వాలు, (గరిక) ఫలములు, కంద, సుగంధ పత్రములు నారికేళములు (కొబ్బరి) మొదలగువానికి కర్కాటకరాశి అధిపతిఅగుచున్నది. పొట్ట ధాన్యములు, మధరాది షడ్రసములు (ఆరురుచులునూ) సింహము మొదలగు జంతువులు, చర్మము, బెల్లము, వీటన్నింటికినీ సింహరాశి అధిపతి యగుచున్నది.

శ్లో: షష్ఠే ఽతసీకలాయాః కులథ్యగోధూమముద్గనిష్పావాః
సప్తమరాశౌ మాషా యవగోధూమాః ససర్షపాశ్చైవ 5

# బృహత్సంహిత

## ద్విచత్వారింశోధ్యాయః

## ఇంద్రధ్వజసంపాతః 43

**శ్లో: బ్రహ్మాణమూచురమరా బగవాన్ శక్తాః స్మ నాసురాన్ సమరే**
**ప్రతియోధయితుమతస్త్వాం శరణ్యశరణం సముపయాతః 1**

తా॥ దేవతలందరునూ బ్రహ్మదేవుని దరికేగి హేభగవాన్ మేము రాక్షసులతోడ యుద్ధము చేయుటకు అశక్తులమై యున్నాము, అకారణమువలన మిమ్ములను శరణు కోరిన వారమై ఏతెంచితిమని తెలిపెను.

**శ్లో: దేవానువాచ భగవాన్ క్షీరోదే కేశవః సఃవఃకేతుమ్**
**యందాస్యతి తం దృష్ట్వా నాజౌ స్థాస్యంతి వోదైత్యాః 2**

తా॥ అటుల మొఱపెట్టుకున్న దేవతలతోడను బ్రహ్మదేముడు ఓదేవతలారా, క్షీఱసాగరమునందున గల నారాయణుడు మీకు ధ్వజమును ఈయగలడు ఆధ్వజమును చూసిన రాక్షసులు మిమ్ములను జయించి నిర్వీర్యులగుదురు. అని పలికెను.

**శ్లో: లబ్దవరః క్షీరోదం గత్వాతే తుష్టువః సురాః సేంద్రాః**
**శ్రీవత్సాంకం కౌస్తుభమణికిరణోద్భాసితోరస్కమ్ 3**
**శ్లో: శ్రీపతిమచింత్యమసమం సమం తతః సర్వదేహినాం సూక్ష్మమ్**
**పరమాత్మానమనాదిం విష్ణు మవిజ్ఞాత పర్యంతమ్ 4**
**శ్లో: తైసంస్తుతః సదేవస్తుతోష నారాయణో దదౌ చైషామ్**
**ధ్వజమసురసురవధూముఖకమలవనతుషారతీక్ష్ణాంశుమ్ 5**

తా॥ అపుడు ఆదేవతలందరునూ ఇంద్రునితో కూడి క్షీఱసాగరశయనుడైన శ్రీమన్నారాయణునికడకేతెంచి ఈవిధముగా స్థుతించిరి, " శ్రీవత్సాంక చిహ్నముతో కూడియున్నవాడా కౌస్తుభమణికాంతులతో దేదీప్యమానమగువక్షస్థలముతోడనుకూడి యున్నవాడా, లక్ష్మీనాధా అచింత్య అద్వితీయములను సమముచేయుటకుగాను అన్ని ప్రాణులయందుననూ సూక్ష్మరూపముతో జన్మాది మృత్యు పర్యంతము అనాదిగా పరమాత్మగావెలుగొందువాడా, శరణు,శరణు" అని స్తుతిచేసిరి. ఆస్తోత్రమువలన సంతుష్టాంతరంగుడగు మహావిష్ణువుదేవతలకు దేవ దానవులకు స్త్రీల ముఖకమల ములవలె నుండు చంద్ర సూర్యులతోసమానమగు ధ్వజమును ప్రధానముచేసెను. (ఇచట్దఆనవస్త్రీలముఖములను మలినపరచుటకుగాను చంద్రునితో సమాన మైనదియునూ, దేవతా స్త్రీల ముఖములు వికసించుటకుగాను సూర్యతేజోవిరాజమగు ధ్వజమును ప్రధానముచేసెను.

# బృహత్సంహిత

## అష్ట చత్వారింశోధ్యాయః

## పుష్యస్నానం 48

శ్లో: మూలం మనుజాధిపతిః ప్రజాతరోస్తదుపఘాతసంస్కారాత్
అశుభం శుభం చ లోకే భవతి యతోऽతోనృపతిచింతా 1

తా॥ నరపతి అనగా రాజు ప్రజారూపముగల వృక్షము మూలము (వేరు) వంటివాడు అందువలన ఆరాజునకు వృద్ధి లేక హానివలన ఆయా దేశప్రజలకు శుభాశుభములుగలుగును,గనుక ఆరాజుయొక్క వృద్ధికొఱకుచింతంచవలసి యున్నది.

శ్లో: యావ్యాఖ్యాతా శాంతిః స్వయంభువా సురగురోర్మహేంద్రార్థే
తాం ప్రాప్య వృద్ధగర్గః ప్రాహ యథా భాగురే శృణుత 2

తా॥ ఈ శాంతివిధానమును ఇంద్రుని కొఱకై బ్రహ్మదేవుడు దేవగురుడైన బృహస్పతికి తెలిపెను, దానిని ఆచార్య "వృద్ధగర్గాచార్యులు " తమ ప్రధానశిష్యుడగు "భాగునికి తెలిపెను, దానినే నేనిచటతెలుపుచున్నాను, దీనిని సావధానముగా వినుడి.

శ్లో: పుష్యస్నానం నృపతే కర్తవ్యః దైవవిత్పురోధాభ్యామ్
నాతః పరః పవిత్రం సర్వోత్పాతాంతకరమస్తి 3

తా॥ జ్యోతిష్కులు మరియూ పురోహితుల చేతను రాజునకు పుష్యస్నానమును చేయించవలెను, ఎందుచేతననగా ఈపుష్యస్నానమువలన రాజు పరమపవిత్రుడగును, ఇంకనూఅన్నివిధములగు ఉత్పాతములునూ ఈస్నానమువలన నాశమొందును ఉత్పాతములు నశించుటకై దీనిని మించిన శాంతివిధానము వేరొకటిలేదు.

శ్లో: శ్లేష్మాతకా క్షకంటకీకటుతిక్తవిగంధిపాదపవిహీనే
కౌశికగృధ్రప్రభృతిభినిష్టవిహగైః పరిత్యక్తే 4
తరుణతరుగుల్మవల్లీతాప్రతానిన్వితే వనోద్దేశే
నిరుపహతపత్రపల్లవమనోజ్ఞమధురధూమప్రాయే 5

తా॥ విరిగిచెట్టు, తాండ్రచెట్టు, ముల్లుగలచెట్లు, కటు,తిక్త రుచులు గల వృక్షములు వాసనల లేని వృక్షములు, ఈవృక్షములు లేనిప్రదేశమునందున, గుడ్లగూబ, గద్దలు మొదలగు మంగళకరము కాని పక్షులు సంచరించని ప్రదేశమునందున, ప్రసస్థమగు వృక్షములు, అనగా మారేడు మొదలగువృక్షములు, లతలు పొదలు గలప్రదేశమునందు కొత్తగాచిగురించిన పల్లవములతోకూడియుండి ఆకులనురాల్చక సుందరకరముగానున్న మరియూ మధురమగు వృక్షములు గల ప్రదేశమున పుష్యస్నానమును చేయించవలెను

# బృహత్సంహిత

## పంచాశత్తమోఽధ్యాయః

## ఖడ్గలక్షణం 50

శ్లో: అంగుళ వతార్ధముత్తమ ఊనః స్యాత్ పంచవింశతిః ఖగ్గః
అంగుళమానజ్ఞ్ఞేయో వ్రణో-శుభో విషమపర్వస్థః 1

తా॥ ఖడ్గము ఏబది (50) అంగుళములు దీర్ఘముగా (పొడవు) ఉండవలెను, 25 అంగుళముల పొడవుగల ఖడ్గము కనిష్ట ప్రమాణఖడ్గముగా తెలుపబడినది ఈరెండిటకి మధ్యమకొలతలు గల ఖడ్గము మధ్యమ ప్రమాణముగల ఖడ్గముగా తెలుపబడినది. విషమఅంగుళముల పొడవు అనగా బేసి సంఖ్య ప్రమాణ కొలతలు గలగి ఛిద్రములుగల ఖడ్గము అశుభములను గలిగించును.

శ్లో: శ్రీవృక్షవర్ధమానాతపత్రశివలింగకుండలలాబ్జానామ్
సదృశా వ్రణాః ప్రశస్తా ధ్వజాయుధ స్వస్తికానాంచ 2

తా॥ బిల్వవృక్షము, వర్ధమాన (ఒకరకమగు వాస్తుచిహ్నము) ఛత్రము, శివలింగము, కర్ణాభరణము, కమలపుష్పము, ధ్వజము, శస్త్ర, స్వస్తిక్ (ఇదికూడా వాస్తు చిహ్నమే) సమానమగు ఛిద్రములు లేక చిహ్నములు గల ఖడ్గము శుభఫలమును ప్రసాదించును.

శ్లో: కృకలాసకాక కంగక్రవ్యాదకబందవృశ్చికాకృతయః
ఖడ్గే వ్రణా న శుభదా వంశానుగతాః ప్రభూతాశ్చ 3

తా॥ తొండ (కృకలాస) కాకి, కౌజు, లేక కాటుక పిట్ట, మాంసహార పక్షులు, మొండెము తేలు,మొదలగు చిహ్నములు లేక ఛిద్రములు గల ఖడ్గము శుభదాయకము కాది ఖడ్గమునకు మధ్యభాగమున పెద్దదగు ఛిద్రము గలిగిననూమంచిదికాదు.

శ్లో: స్ఫుటితో హ్రస్వః కుంఠో వంశచ్ఛిన్నోన ధృడమానోఽనుగతః
అశ్వన ఇతి చానిష్ఠః ప్రోక్తవిపర్యస్త ఇష్ఠఫలః 4

తా॥ పగిలినదియూ, చిన్నదిగానున్నదియూ, విరిగినది, వంశభాగము అనగా మధ్య భాగమున చిన్నాభిన్నముగా నుండునదియూ, చూచుటకు బాగుగాకనిపించక యుండు నదియూ, స్వల్పశబ్దముగలదీ అగు ఖడ్గము, అశుభకారకముగుచున్నది, ఈలక్షణములను గలిగిన ఖడ్గము విపరీతఫలములను గలుగ జేయును.

శ్లో: క్వణితం మరణయోక్తం పరాజయాయ ప్రవర్తనం కోశాత్
స్వయముదగీర్ణే యుద్ధం జ్వలితే విజయో భవతి ఖడ్గే 5

# బృహత్సంహిత 53

## ద్వితీయభాగం

## త్రిపంచశత్తమోధ్యాయః

## వాస్తు విద్యావిచారము

శ్లో: వాస్తుజ్ఞాన మథాతః కమలభవాన్మునిపరంపరాయాతమ్
క్రియతేఽధునా మయేదం విదగ్ధసాంవత్సరప్రీత్యై 1

తా॥ కమలభవుడగు బ్రహ్మదేవునినుండి ఋషులు మునులకు పరంపరగా ప్రాప్తమగు వాస్తు శాస్త్రమును విద్యావంతులగు దైవజ్ఞుల ప్రీతికొరకై నాద్వారా ఇచట తెలుపబడుచున్నది.

శ్లో: కిమపి కిల భూతమభవద్రుందానాం రోదసీ శరీరేణ
తదమరగణేన సహసా వినిగృహ్యాధోముఖం న్యస్తమ్ 2
యత్ర చయేన గృహీతం విబుధేనాధిష్ఠితః సతత్రైవ
తదమరమయం విధాతా వాస్తునరం కల్పయామాస 3

తా॥ పూర్వకాలమునందున గొప్పదగు భూతము ఆకారముగాగల పురుషుడు తనశరీరముతోడను భూమ్యాకాశాదులను వ్యాపింపజేసెను. దేవతలు ఆశరీరమును పట్టుకొని అధోముఖముగా భూమిపైన పడవైచిరి. ఆసమయమునందున దేవతలు ఏఏ శరీర అంగభాగమును పట్టుకొని భూమిపైన పడవైచిరో ఆయా దేవతలు ఆయా అంగములకు అధిష్టానదేవతలైరి. ఇటుల అజ్ఞాతనామముగల ఆపురుషుడు బ్రహ్మదేవుడు ద్వారా "వాస్తుపురుషుడు" అని సంభోదించబడెను. అప్పటినుండి వాస్తుపురుషునిగ విఖ్యాతి చెందెను. ఈవిషయమున బృహస్పతి ఈవిధముగా తెలిపెను.

శ్లో: పురాకృతయుగేహ్యాసీద్ మహద్భూతం
వ్యాప్యమానం శరీరేణ సకలంభువనంతతః
తద్దృష్ట్వా విస్మయందేవా గతాః సేంద్రభయవృతాః
తతస్తైఃక్రోధసంతాపైగృహీత్వాతమథాసురమ్
వినిక్షిప్త్వామధోవక్త్రంస్థితాస్తత్రైవ తేసురాః
తమేవ వాస్తుపురుషం బ్రహ్మా సమభికల్పయత్ అని తెల్పినారు

శ్లో: ఉత్తమమష్టాభ్యధికం హస్తశతం నృపగృహం పృథుత్వేన
అష్టాష్టోనాన్యేవం పంచ సపాదాని దైర్ఘ్యేణ 4

# బృహత్సంహిత 54

## చతుఃష్పంచశత్తమోధ్యాయః

## ఉదకార్గళనిరూపణము

**శ్లో: ధర్మ్యం యశస్యం చ వదామ్యతోఽహం దకార్గలం యేన జలోపలబ్ధిః**
**పుంసాం యథాంగేషు శిరస్థదైవ క్షితావపి ప్రోన్నతానిమ్నసంస్థాః 1**

**శ్లో: ఏకేనవర్ణేన రసేనచాంబచ్చ్యుతం నభస్తో వసుధావిశేషాత్**
**నానారసత్వం బహువర్ణతాం చ గతం పరీక్ష్యం క్షితితుల్యమేవ 2**

తా॥ వాస్తువిద్యను తెలిపిన తదుపరిఆచార్యులవారు పురాతనమగు మహర్షులచే వచించబడిన భూగర్భసంబంధమగు విశిష్టజ్ఞానమును సాంగోపాంగముగా పరీక్షావిధి విధానమును తెలుపుచున్నారు. మానవులకు ఏవిధముగా హస్తములు, పాదములు మొదలగు అవయవములు రక్తముప్రసరించు నాడులుండునో అటులనే భూమి యందుకూడా ఎత్తుపల్లములు గుహ్యస్థానమున జలము, జలముప్రవహించు నాడులు యుండును. ఆకాశమునుండి ఒకేరంగు,రుచి గలజలము భూమిపైపడిననూ తదుపరి ఆభూమియొక్క విశేషమువలన మట్టిభేదమువలన విభిన్నమగు రుచులను రంగును జలము పొందును. ఈప్రకార ముగా భూమియొక్క ప్రాధాన్యతననుసరించి జలముయొక్కరంగురుచిగలిగియుండును. అందువలన భూమి లేక మట్టిని పరీక్షించి దానిననుసరించి జలముయొక్క రుచి వాసన రంగులను తెలుపవచ్చును.

**శ్లో: పురుహూతానలయమనిఋతివరుణపవనేందుశంకరాదేవాః**
**విజ్ఞాతవ్యాః క్రమశః ప్రాచ్యాద్యానాం దిశాం పతయః 3**

**శ్లో: దిక్పతిసంజ్ఞా చ శిర నవమీ మధ్యే మహాశిరనామ్నీ**
**ఏతాభ్యోఽన్యాః శతశో వినిః సృతానామభిః ప్రదితాః 4**

**శ్లో: పాతాళధూర్ధ్వశిరా శుభా చతుర్భిక్షు సంస్థితా యాశ్చ**
**కోణదిగుత్థ్యా న శుభాః శిరానిమిత్తాన్యతో వక్ష్యే 5**

తా॥ ఇంద్ర,అగ్ని,యమ, నిఋతి, వరుణ, వాయు, కుభేర లేక సోమ, ఈశ్వర అను దేవతలు తూర్పుదిశగా ఎనిమిదిదిక్కులకునూ అధిపతులు. ఇందు ఇంద్రాదిదేవతల నామములతో ఎనిమిదిదిక్కులయందునా 8 ముఖ్యమగు శిర (జలప్రవాహము) లున్నవని తెలిసినదే అదికాక తొమ్మిదవ జలప్రవాహము గలదు అందు జలము అధోగతిగా ప్రవహించుచున్నది. ఈప్రవాహమునకు ఉపజలప్రవా హములు కొన్నివందలసంఖ్యలో భూమియందునగలవు. అవి వాటివాటి నామము లతో పిలువబడుచున్నవి. అవి ఎచ్చటికచ్చట ప్రవహించుచుండును. అందువలన

# బృహత్సంహిత 56

## షట్పంచావతమోధ్యాయః

## ప్రసాద (దేవాలయ)లక్షణవిచారః

**శ్లో: కృత్వా ప్రభూతం సలిలమారామాన్ వినివేశ్య చ**
**దేవతాయతనం కుర్యాద్ యశోధర్మాభివృద్ధయే 1**

తా॥ బాగుగాజలముతోకూడిన జలాశయమును దాని చుట్టునూ వృక్షవాటిక (వనము) ను నిర్మించిన తదుపరి మానవుడు తనయొక్క యశోవృద్ధికి మరియూ ధర్మాభివృద్ధికొఱకు దేవాలయమును నిర్మించవలెను.

**శ్లో: ఇష్టాపూర్తేన లభ్యంతే యే లోకస్తాన్ బుభూషతా**
**దేవనామాలయః కార్యే ద్వయమప్యత్ర దృశ్యతే 2**

తా॥ యజ్ఞయాగాది కర్మలు అనుష్ఠానమును వాపీ,కూప,తటాకాది, నిర్మాణ మును చేయుమానవుడు ఉత్తమలోకములను పొందుచున్నాడు, అటువంటి ఉత్తముడు దేవాళయ నిర్మిణమును కూడా చేయవలెను. అటుల చేసినచో దివ్యలోకములను పొందగలడు.

**శ్లో: సలిలోద్యానయుక్తేషు కృతేష్వకృతకేషుచ**
**స్థానేష్వేతేషు సాన్నిధ్యముపగచ్ఛంతిదేవతాః 3**

తా॥ జలాశయసమీపములయందుననూ వనములకు సమీపస్థలములందున ప్రకృత్తిసిద్ధముగానున్ననూ లేక నిర్మించిన వైననూ వానికి సమీపస్థలములయందున దేవతానివాసముండును గాన ఆస్థలమునందున దేవాలయనిర్మాణముచేయవలెను.

**శ్లో: సరసుః నళినీఛత్రనిరస్తరవిరశ్మిషు**
**హంసాంసాక్షిప్తకల్హారావీధీవిమలవారిషు 4**

**శ్లో: హంసకారండవక్రౌంచక్రవాకవిరావిషు**
**పర్యంతనిచులచ్ఛాయావిశ్రాంతజలచారిషు 5**

తా॥ సూర్యకిరణములతాపమునుండి కాపాడు ఛత్రములవంటి కమలముల తోడను, తెల్లని హంసలయొక్కసమూహములతో తెల్లనిపూలమాలలు పరిచినటుల కనిపించు వరుసతో కూడిన నిర్మలమైన జలముతోడునూ, హంస, కారండ, (కన్నెలేడి పక్షి), క్రౌంచ, చక్రవాక, మొదలగుపక్షులు వానియొక్కపక్షులకిలకిలారావములతో కూడియున్న, సరస్సు,నదీ,తటాకములకు అంచున లేక ఒడ్డున మంచి జాతివృక్షముల ఛాయ యందున జలజంతువులువిశ్రమించునో ఆస్థలమునందున దేవతలు నివశించుచూ విహరించెదరు.

# బృహత్సంహిత 60

## షష్ఠితమోధ్యాయః

## ప్రతిమాప్రతిష్ఠాపనవిచారః

శ్లో: దిశియామ్యాయాం కుర్యాదధివాసనమండపం బుధః ప్రాగ్వా
తోరణచతుష్టయయుతం శస్తద్రుమపల్లవచ్ఛన్నమ్ 1

శ్లో: పూర్వేభాగేచిత్రాః స్రజః పతాకాశ్చ మండపస్యోక్తాః
ఆగ్నేయాందిశిరక్తాః కృష్ణాః స్యుర్యామ్యనైఋత్యోః 2

శ్లో: శ్వేతాదిశ్యపరస్యాం వాయవ్యాయాం తుపాండుర ఏవ
చిత్రాశ్చోత్తరపార్శ్వే పీతాః పూర్వోత్తరే కార్యాః 3

తా॥ ప్రతిష్ఠాచార్యులద్వారా దక్షిణ లేక తూర్పు దిశయందున నాలుగు దిశలయందుననూ శుభదాయకమగు వృక్షములయొక్క పత్రములతో కూడిన తోరణములచే ఆచ్ఛాదించబడిన అధివాసమండపమును నిర్మించవలెను. (ఇచట అధివాస మండపము లేక యాగశాలగా అన్వయించుకొనదగును. ప్రతిష్ఠాప్రకరణమున యాగశాలతో పాటు అధివాసమండపముకూడా యుండవలెనని ప్రమాణములు కలవు) ఆమండపమునకు తూర్పుదిశయందున చిత్రవర్ణము గలిగిన పూలమాలలు చిత్ర వర్ణపతాకమునూ, ఆగ్నేయమున రక్తవర్ణపూలమాల పతాకమును, దక్షిణ నైఋతి దిశలయందున కృష్ణవర్ణపతాకములునూ, పశ్చిమదిశయందున తెలుపు, వాయువ్య దిశయందున పాండువర్ణము (పసుపు తెలుపుల మిశ్రమము) ఉత్తరదిశయందున చిత్రవర్ణము, ఈశాన్యదిశయందున పీతవర్ణము గల పుష్పమాలలు ధ్వజములను అలంకరించవలెను.

శ్లో: ఆయుః శ్రీబలజయదా దారుమయీ మృణ్మయీ తథా ప్రతిమా
లోకహితాయ మణిమయీ సౌవర్ణా పుష్టిదా భవతి 4

శ్లో: రజతమయీ కీర్తికారీ ప్రజావివృద్ధిం కరోతి తామ్రమయీ
భూలాభం తు మహాన్తం శైలీ ప్రతిమాథవా లింగమ్ 5

తా॥ కాష్టము (దారు లేక కలపతో) లేక మట్టితో చేయబడిన ప్రతిమ ఆయువు, లక్ష్మి బలము విజయమును గలిగించును, మణితో నిర్మించిన ప్రతిమ జనులకు హితము (మంచి) చేయును, స్వర్ణముతో చేయుప్రతిమవలన ప్రజలకు పుష్టినిచ్చును, వెండితో చేయుప్రతిమ కీర్తినీ, రాగితో చేయుప్రతిమ సంతానాభివృద్ధిని, శిలాప్రతిమ లేక లింగము వలన అత్యంత భూలాభమును గలిగించును.

# బృహత్సంహిత 65

## అథ పంచషష్ఠితమోధ్యాయః

## ఛాగలక్షణవిచారః

**శ్లో: ఛాగశుభాశుభలక్షణమభిధాస్యే నవదశాష్ఠదంతస్తే**
**ధన్యాః స్థాప్యా వేశ్మని సంత్యాజ్యాః సప్తదంతాయే 1**

తా॥ ఛాగ (మేక) యొక్క శుభాశుభలక్షణములను ఇపుడు తెలుపుచున్నాడను. ఏమేక కైననూ నోటియందు 9, 10, లేక 8 దంతములున్నచో అదిశుభదాయక మగునది 7 దంతములు గల భాగము (మేక) అశుభఫలదాయని అగుచున్నది. దానిని ఎల్లపు డునూ విడచి పెట్టవలెను.

**శ్లో: దక్షిణపార్శ్వే మండలమసితం శుక్లస్య శుభఫలం భవతి**
**ఋష్యాని భకృష్ణాలోహితవర్ణానాం శ్వేతమతిశుభదం 2**

తా॥ తెల్లని రంగుగల అజమునకు (మేకకు) దక్షిణపార్శ్వమున నల్లని మండలా కార చిహ్నముగలిగిన మంచిది. మేక ఋష్యమృగము (నల్లనిఒకజాతి అడవిదున్న) వంటి రంగునుగాని లేక ఎఱుపు రంగులతోనుండి ఆమండలము తెలుపువర్ణమును అనగా కుడిపార్శ్వమున తెల్లని మండలముగల చిహ్నమున్నచో ఆ మేక అత్యంత శుభదాయిని అగుచున్నది.

**శ్లో: స్తనవదవలంబత యః కంఠేఽజానాం మణిః సవిజ్ఞేయః**
**ఏకమణిః శుభఫలకృద్దన్యతమ ద్విత్రిమణయో యే 3**

తా॥ అజమునకు గళమున స్థనమువలె వేలాడి యుండు వానిని “ మణి” అని అందురు (అజాగళస్థనము) ఏ మేకకైననూ ఒకటి లేక రెండు మణులు యున్నచో శుభదాయకమగును ఒకవేళ మూడు మణులు గళమున యున్న అజము (మేక) అత్యంత శుభదాయకమగుచున్నది.

**శ్లో: ముండా సర్వే శుభదాః సర్వ సితా సర్వకృష్ణదేహాశ్చ**
**అర్ధాసితా సితార్ధా ధన్యాః కపిలార్ధకృష్ణాశ్చ 4**

తా॥ కొమ్ములు లేని మేకలన్నియునూ శుభదాయకమగుచున్నవి పూర్తిగా శరీరమంతయూ తెలుపు లేక నలుపు లేక అర్ధభాగము తెలుపు అర్ధభాగము నలుపు లేక అర్ధభాగము నలుపు అర్ధభాగము కపిలవర్ణము గల ఛాగములు (మేకలు) శుభదాయకములు.

**శ్లో: విచరతి యూథస్యాగ్రే ప్రథమం చాంఽభోవగాహతే యోఽజః**
**స శుభః సితమూర్ధా వా మూర్ధని వా కృత్తికాయస్య 5**

# బృహత్సంహిత 69

## ఏకోన సప్తతితమోధ్యాయః

## పంచ మహాపురుషలక్షణవిచారః

**శ్లో: తారాగ్రహైర్బలయుతైః స్వక్షేత్రస్వోచ్ఛగైశ్చతుష్టయగైః**
**పంచపురుషాః ప్రశస్తా జాయంతే తానహం వక్ష్యే 1**

తా॥ కుజాది పంచ తారాగ్రహములు స్థాన దిక్ చేష్టా కాలబలాది బలవంతులై వానియొక్క ఉచ్ఛ స్వక్షేత్ర గతులై లగ్నమునకు కేంద్రములగు లగ్న, చతుర్ధ సప్తమ దశమ స్థానములయందున ఏదేనీ ఒక స్థానమున స్థితినొందిన చో ఆయా గ్రహముల వలన పంచ మహాపురుషులు ఉద్భవించెదరు.

**శ్లో: జీవేనభవతిహంసః సౌరేణశశః కుజేన రుచకశ్చ**
**భద్రో బుధేన బలీన మాళవ్యో దైత్యపూజ్యేన 2**

తా॥ కుజాది గ్రహములు వారి వారి ఉచ్ఛ లేక స్వక్షేత్ర గతులై లగ్నమునకు కేంద్రముల యందు న్నపుడు గురునివలన "హంస" శని వలన "శశ" కుజుని వలన"రుచిక"బుధుని వలన "భద్ర" శుక్రుని వలన "మాళవ్య" అనెడి ఐదు యోగములు ఉద్భవించును.

**శ్లో: సత్వమహీనం సూర్యచ్ఛరీరం మానసంచ చంద్రబలాత్**
**యద్రాశిభేదయుక్తావేతౌ తల్లక్షణః స పుమాన్ 3**

**శ్లో: తద్ధాతుమహాభూతప్రకృతిధ్యుతివర్ణస్వరూపాద్యై**
**అబలరవీందుయుతైస్తైః సంకీర్ణలక్షణైః పురుషాః 4**

తా॥ రవి స్థానాది బలసంపన్నుడై యున్నచో జాతకుడు సంపూర్ణ సత్వగుణముల తోడను చంద్రుడు బలసంపన్నుడైనచో శారీరక మానసిక బలము గలగును. రవి చంద్రులు ఏరాశియందున అత్యధిక వర్గులను గలిగియుందురో ఆరాశ్యాధిపతి యొక్క ధాతు ప్రకృతి కాంతి వర్ణము, సత్వ రూపాదులు గలుగును. అనగా రవి చంద్రు లిరువురునూ రాశి హోర ద్రేక్కాణ నవాంశ ద్వాదశాంశ త్రింశాంశ మొదలగు షడ్వర్గుల లోగానీ లేక షోడశవర్గులలో కానీ అత్యధిక వర్గులు ఏ ఏ రాశులయందున వచ్చునో ఆరాశ్యాధిపతియొక్క గుణ వర్ణసత్వాది లక్షణములు ఆ జాతకునికి గలుగును. లేదా రవి చంద్రులలో ఒకరు బలవంతులై యుండగా ఆబలవంతమగు గ్రహము అధిక వర్గులను పొందిన గ్రహసంబంధ రూపలావణ్య లక్షణములు జాతకునికి గల్గును. అధవా రవి చంద్రులు ఇరువురనూ బలములేనివారై యుండినచో ఏఏ గ్రహముల వర్గులలో యుందురో ఆయా గ్రహముల మిశ్రమ ఫలములు జాతకునికి గలుగును.

# బృహత్సంహిత 74

## అధ చతుఃసప్తతితమోధ్యాయః

## స్త్రీప్రశంసా కథనము

**శ్లో: జయే ధరిత్ర్యాః పురమేవ సారం పురేగృహం సద్మనిచైకదుశః**
**తత్రాపి శయ్యా శయనే వరా స్త్రీ రత్నోజ్వలా రాజ్యసుఖస్యసారః 1**

తా॥ సంపూర్ణముగా భూమినంతటినీ జయించిన పిదప ఆ రాజునకు తన రాజధాని మాత్రమే సారవంతమైనది అందునా తన అంతః పురమున యున్నతన మందిరము నందునా తన శయ్యామందిరము ఆమందిరమున రత్నము లతో సుశోభితమగు శయ్యాసుఖమును అందించు తనభార్యమాత్రమే సంపూర్ణ రాజ్యసుఖ సారము నిచ్చునది అగుచున్నది తక్కిన వన్నియునూ నిస్సారమైయున్నవి.

**శ్లో: రత్నానివిభూషయంతి యోషా భూష్యంతే న రత్నకాంత్యా**
**చేతో వనితా హరంత్యరత్నా నో రత్నాని వినాంగానాంగసంఘమ్ 2**

తా॥ స్త్రీలు రత్నములను ధరించి విభూషితులగుదురు గానీ రత్నకాంతివలన విభూషితులు కాజాలరు ఏలయన రత్నభూషితము కాని స్త్రీలు కూడా చిత్తమును హరణమును కలిగించుదురు (చిత్తచాంచల్యమును) అనగా రత్నాదిభూషణాదులు లేని స్త్రీలైననూ పురుష చిత్తమును దోచుకొందురు, గాన స్త్రీలయొక్క సంగమముకన్నా రత్నాది భూషణసౌఖ్యము అధికమగునదికాదు అనిభావము.

**శ్లో: ఆకారం వినిగూహతం రిపుబలం జేతుం సముత్తిష్టతాం**
**తత్రం చింతయతాం కృతాకృతశతవ్యాపారశాఖాకులమ్**
**మంత్రిప్రోక్తనిషేవిణాం క్షితిభుజామాశంగినాం సర్వతో**
**దుఃఖాంభోనిధిర్వర్తనాం సుఖలవః కాంతాసమాలింగనమ్ 3**

తా॥ స్త్రీ యొక్క ఆలింగన సౌఖ్యముకన్నా మించినది సౌఖ్యము రాజులకులేదు అది ఎట్లన, సుఖము,భయము, సంతోషము మొదలగు వికారములు గుప్తముగా నుంచుచూ, శత్రువులపై విజయమునకు ప్రయత్నించుటయూ అనేకమగు తంత్ర ములతో రాచకార్యములతో తలమునకలైయుండుట మంత్రియొక్క సమర్ధత వలన నీతితోడ కార్యములను చేయుటయూ తన పుత్రులు స్త్రీలుయందున కూడా అనుమాన ముతో మసలుట మొదలగు అనేక దుఃఖమయమగు సంసారమునందు ఆరాజునకు స్త్రీయొక్క ఆలింగనసౌఖ్యము మాత్రమే సౌఖ్యము అనుభవమునకు వచ్చును.(అనగా అనేక రాజకార్యములతో తలమునకలుగా నుండి తంత్రములు కుయుక్తులు ప్రతీవానిని నమ్మని స్థితి తనప్రాణభయము మొదలగు అనేక సమస్యలను ఎదుర్కొను రాజునకు శయ్యాసౌఖ్యము మాత్రమే వానినన్నిటినీ మరపించి సౌఖ్యమునిచ్చునది అని భావము.

# బృహత్సంహిత 75

## అద పంచసప్తతితమోధ్యాయః

## సౌభాగ్యకరణ నిరూపణమ్

**శ్లో: జాత్యంమనోభవసుఖం సుభగస్య**
**సర్వమాభాసమాత్రమితరస్య మనోవియోగాత్**
**చిత్తేన భావయతి దూరగతాఽపి యం స్త్రీ**
**గర్భం బిభర్తి సదృశం పురుషస్య తస్య 1**

తా॥ శుభలక్షణగతుడగు పురుషుడు స్త్రీ మనోభావనతో (అనగా పరస్పర ప్రేమాను రాగములు గలగిన) చేయు రతి సర్వ సౌఖ్యములయందున శ్రేష్ఠమగును స్త్రీ మనోవియోగ స్థితియందున అనగా పురుషుని యందు మనసు లేనపుడు చేయు మైధున కర్మ శ్రేష్ఠమగునది కాదు ఎందులకనగా ఆస్త్రీ చిత్తమున ఏపురుషుని ధ్యానించుచూ మైధునకర్మ యందున పాల్గొనునో ఆపురుషుని గుణ రూపములు గల శిశువును తన గర్భమునధరించును.

**శ్లో: బడ్క్త్వా కాండంపాదపాస్యోప్తముర్వ్యాం బీజంవాస్యాంనాన్యతమేతి యద్వత్**
**ఏవం హ్యాత్మా జాయతే స్త్రీషు భూయః కశ్చిత్తస్మిన్ క్షేత్రయోగాద్విశేషః 2**

తా॥ ఏవిధముగా వృక్షముయొక్కబీజములు భూమిలో వేసినచో ఆవృక్షములు అచటనే ఉత్పన్నమగును గానీ అన్యవృక్షములు ఉద్భవించవు అటులనే స్త్రీలయొక్క మనస్సున ఉండు పురుషునియొక్క ఆత్మ సంతాన రూపమున ఉత్పన్నమగుచున్నది కానీ క్షేత్రయోగముననుసరించి కొంత విశేషముండును ఎటులనగా ఆయా క్షేత్రముల ననుసరించి వృక్షములయొక్క సాధారణము విశేషములు గలగియుండును అటులనే స్త్రీలవిషయమున కూడా తెలుసుకొనదగును. (అనగా ఏస్త్రీ అయిననూ తనకు ఇష్టములేని పురుషునితో సంభోగించిననూ ఆ స్త్రీయొక్క సంతతి సంభోగించిన పురుషుని లక్షణములు కాక ఆస్త్రీ సంభోగసమయమున ఏపురుషుని కాంక్షించునో ఆపురుషుని లక్షణములు గల శిశువు గలుగును కానీ క్షేత్ర ప్రాధాన్యత వలన కొన్ని లక్షణములు ఆ శిశువునకుగలుగ గలవు అందువలన పురుషుడు స్త్రీ హృదయములో స్థానమును సంపాదించిన తదుపరి స్త్రీని కూడవలెననిభావము)

**శ్లో: ఆత్మాసహైతి మనసా మన ఇంద్రియేన**
**స్వార్థేన చేంద్రియామితి క్రమ ఏష శీఘ్రః**
**యోగోఽయమేవ మనసః కిమగమ్యమస్తి**
**యస్మిన్ మనో వ్రజతి తత్ర గతోఽయమాత్మా 3**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bruhatsamhita+2**

* * *